క్లుప్తంగా

న్యాయవాదుల విధులు బహిష్కరణ



విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ధర్మపురి: ఇటీవల హైదరాబాద్‌లో న్యాయవాది సురేశ్ బాబు మీద జరిగిన దాడిని నిరసిస్తూ ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు న్యాయస్థానం ఆవరణలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ దాడిని తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. న్యాయవాదులపై దాడులను అరికట్టేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలుక వినోద్‌కుమార్,ఉపాధ్యక్షుడు బందెల రమేష్, పూర్వ అధ్యక్షుడు రౌతు రాజేష్,ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్,న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎస్పీ, పోలీసులకు సన్మానం



ఎస్పీని సన్మానిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

జగిత్యాలక్రైం: గణేశ్ నవరాత్రులు శాంతియుత వాతావరణంలో విజయవంతం అయ్యేలా భద్రత కల్పించిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్, పట్టణ సీఐ కరుణాకర్, ఎస్సైలు కుమారస్వామి, సుప్రియ, రవికిరణ్, మల్లేశంలను మంగళవారం విశ్వహిందూ పరిషత్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయిని పద్మాకర్, అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్‌కుమార్, కార్యదర్శి పరందామ్, వీహెచ్‌పీ జిల్లా కోశాధికారి రాములు, వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్, భజరంగ్‌దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న యువజన సంఘం సభ్యులు

రాయికల్: పట్టణంలో పాత బస్టాండ్‌లో షెడ్డు నిర్మాణం, రెండు బ్రిడ్జీలకు రోడ్డు నిర్మాణం చేపటాలని, పట్టణంలో సీసీరోడ్లు, మురికి కాలువల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వైద్యపరీక్షలు చేస్తున్న దేవిప్రసన్న

మల్లాపూర్: సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌హెచ్‌పీ దేవిప్రసన్న అన్నారు. మండలంలోని చిట్టాపూర్‌లో మంగళవారం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో గ్రామస్తులకు ఆమె వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు స్ప్రే చేయించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రుత్త అశోక్, కారోబార్ దురిశెట్టి సత్యనారాయణ, ఏఎన్‌ఎం పద్మ, ఆశ కార్యకర్తలు సునీత, స్వప్న, అనూష, సుమ తదితరులు పాల్గొన్నారు.

కల్లెడలో కుల బహిష్కరణ?

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో నాలుగు కుటుంబాలను కుల బహిష్కరణ చేసినట్లు బాధితులు తెలిపారు. తమతో ఎవరు మాట్లాడినా రూ.25 వేల జరిమానా విధిస్తామని హుకుం జారీ చేశారని, ఓ వ్యక్తి ఏడాది క్రితం దుబాయ్ వెళ్లాడని, ఆయన కుటుంబాన్ని కూడా కులబహిష్కరణ చేశారని బాధితులు తెలిపారు.

పంట నష్ట పరిహారం అందేనా..?

- వడగండ్ల వానతో జిల్లాలో 5452 ఎకరాల్లో పంటలకు నష్టం
- పరిహారం అందక రైతుల ఆందోళన
- ఐదు నెలలైనా రైతులకు న్యాయం జరగలే..



ఇబ్రహీంపట్నంలో నేలకొరిగిన వరిపంట(ఫైల్)



నష్ట పరిహారంపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను అడుగుతున్న రైతులు (ఫైల్)

ఇబ్రహీంపట్నం: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ఓ వైపు గిట్టుబాటు ధర లభించకపోవడంతో పాటు చేతికి అందిన పంటలు వడగండ్లు, ఈదురుగాలుల భారీ వర్షంతో పంటలు నష్టపోయారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి పరిహారం అందక రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్ నెలలో రైతులు వేసిన యాసంగి పంటలు చేతికొచ్చే సమయంలో వడగండ్లు, ఈదురుగాలులతో భారీ వర్షం కురిసి పంటలు నేల పాలై తీవ్ర నష్టం జరిగింది. దీంతో వరి, మొక్కజొన్న, సజ్జ, నువ్వుల పంటలు నేలకొరిగి రాలిపోయి తీవ్ర నష్టం జరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల నష్టాన్ని జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి నష్టం అంచనాలు తయారు చేసి నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. దీంతో వ్యవసాయ అధికారులు గ్రామాల్లో ఏఏ పంటలు, ఎన్ని ఎకరాల్లో నష్టపోయాయో పరిశీలించి అంచనాలను తయారు చేసి పై అధికారులకు పంపించారు. కానీ ఇప్పటివరకు పంటలు నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదు. వడగండ్ల వానకు వందలాది ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలి మామిడి రైతులు కూడా నష్టపోయారు. దీంతో పరిహారం ఎప్పుడు వస్తుందో అని మండలానికి వచ్చిన అధికారులందరినీ రైతులు అడుగుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎర్దండి గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌ను రైతులు పంట నష్ట పరిహారం ఎప్పుడొస్తుందని రైతులు అడిగారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

జిల్లాలో 5452 ఎకరాల్లో పంటలకు నష్టం

ఏప్రిల్ నెలలో వడగండ్ల వాన, ఈదురుగాలులు, భారీ వర్షాలతో జిల్లాలో 5099 మంది రైతులకు చెందిన 5452 ఎకరాలలో పంటలకు నష్టం జరిగింది. ఇందులో అత్యధికంగా ఇబ్రహీంపట్నం మండలంలో 2849 మంది రైతులకు చెందిన 3663 ఎకరాల్లో అత్యధికంగా వరి, మొక్కజొన్న, సజ్జ, నువ్వుల పంటలకు నేలరాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

ఏడెకరాలలో వరిపంట నష్టం



ఏడెకరాల్లో వరిపంటను పండించాను. కోత దశలో వడగళ్లు, రాళ్లు, ఈదురుగాలులతో భారీ వర్షం పడి వరి పంటంతా నేలకొరిగి వడ్లు అన్ని రాలిపోయాయి. నాకు కాలి గడ్డే మిగిలింది. వ్యవసాయ అధికారులు చూసి నష్టం జరిగింది రాసుకుపోయారు. కానీ ఇప్పటివరకూ పరిహరం ఒక్క రూపాయి కూడా అందలేదు.

– తెడ్డు రాజారెడ్డి, రైతు, ఎర్దండి

పరిహారం చెల్లించాలి



వడగండ్ల వాన ఈదురు గాలుల వర్షంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నేను వేసిన ఎనిమిదెకరాల పొలంలో వడ్లు రాలిపోయి తీవ్ర నష్టం జరిగింది. నువ్వుల, సజ్జల పంటలకు కూడా నష్టం జరిగింది. పంటలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించి అదుకోవాలి.

– అబ్బిడి రాజారెడ్డి, రైతు, ఇబ్రహీంపట్నం

నివేదికను ప్రభుత్వానికి పంపించాం



వడగండ్ల వాన, ఈదురుగాలులు భారీ వర్షంతో నష్టపోయిన పంటలను మండల వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి అంచనాలు తయారు చేయించి పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదికను పంపించాం. ప్రభుత్వం నుంచి పరి హారం నిధులు మంజూరు కాగానే రైతులకు అందిస్తాం.

– వి.భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి

ఫీజు బకాయిలు చెల్లించాలని ఆందోళన

ధర్మపురి: మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ధర్మపురిలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు రోడెక్కారు. ఈ మేరకు మంగళవారం ఉదయం కళాశాల తరగతులను బహిష్కరించి ప్లకార్డులను ప్రదర్శిస్తూ జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించి స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆర్ఐ భాస్కర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో కళాశాలల నిర్వహణ మెరుగైన రీతిలో సాగడం లేదన్నారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లింగమూర్తి, అధ్యాపకులు వడ్కాపురం మహేష్, బీజేపీ సీనియర్ నాయకులు పిల్లి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలి



కోరుట్లలో వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు

కోరుట్ల: పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిగ్రీ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్లు, సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయాలి

జగిత్యాల: నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వెనుకబడిన ప్రజల నివాస ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు, సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలకు తండాల పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జాతీయ స్థాయి సదస్సుకు ఉపాధ్యాయుడి ఎంపిక

గొల్లపల్లి: మండలంలోని వెనుగుమట్ల ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు తిరుపతి అరుదైన ఘనత సాధించారు. సీసీ ఆర్టీ (సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్) మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారు నిర్వహిస్తున్న నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ–ఎన్ ఈపీ 2020 ఓరియంటేషన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా పది మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా జిల్లా నుంచి తిరుపతి ఎంపికయ్యారు. ఈ నెల 8 నుంచి 27 వరకు 21 రోజుల పాటు హైదరాబాద్‌లోని మాదాపూర్ లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

ఎస్సీ కాలనీ దారిపై విచారణ

మల్యాల: మండల కేంద్రంలోని పోచమ్మవాడ నుంచి ఎస్సీ కాలానికి వెళ్లే దారి మూసివేసి, వివక్ష చూపుతున్నారని ఎస్సీ కాలనీవాసులు ఫిర్యాదు చేయగా, మల్యాల ఎస్సై నరేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మంగళవారం ఎస్సీ కాలనీ పరిశీలించారు. ఎస్సీ కాలనీ నుంచి పోచమ్మ వాడకు వెళ్లే దారిలో కొంతమంది గేట్ ఏర్పాటు చేశారనీ, గేట్ తొలగించాలని, ఎస్సీలని తమ పై వివక్ష చూపుతున్నారని పోలీసులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శికి గతంలో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సీ కాలనీ నుంచి వెళ్లే దారికి ఏర్పాటు చేసిన గేటును తొలగించాలని కాలనీవాసులను ఆదేశించారు. 24 గంటల్లో తొలగించకపోతే గ్రామ పంచాయతీ తరఫున తొలగిస్తామని కార్యదర్శి హెచ్చరించారు.

ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య

జగిత్యాల: ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందుతుందని, ప్రతీ ఒక్కరు చేరాలని మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల విద్యార్థి సయ్యద్ ఫలక్ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో 4వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో (అటనమస్) ప్రతి విద్యార్థి ర్యాంకులు సాధిస్తున్నారని, కళాశాలలో చేరాలని కోరారు. కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరి సంగీతరాణి, రామచంద్రన్, శ్రీలత పాల్గొన్నారు.



రాయికల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేత



కోరుట్లలో నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు

కాళోజీకి ఘన నివాళి

కోరుట్ల: ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ హరిప్రియ, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్,అధ్యాపకులు పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు.

మల్లాపూర్: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, కస్తూర్బా విద్యాలయంలో కాళోజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని అటవీశాఖ కార్యాలయంలో కాళోజీ జయంతిని పురస్కరించుకుని అధికారులు, సిబ్బంది కాళోజీ చిత్రపటానికి నివాళి అర్పించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి (తెలంగాణ భాష దినోత్సవం) ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం, ఏఐపై అవగాహన ఉండాలి

మల్లాపూర్: ఉపాధ్యాయులందరూ సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ నాలెడ్జి, కృత్రిమ మేధ (ఏఐ)లపై అవగాహన పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి(ఎంఈవో)కే.దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాఘవపేట మంగళవారం జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచి ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో డిజిటల్ లిటరసీ అక్షరాస్యతను పెంచేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాలకు ప్రత్యేకాధికారుల నియామకం

జగిత్యాలరూరల్: సర్పంచుల పదవీకాలం ముగియడంతో గతంలో ప్రత్యేకాధికారులను నియమించారు. దీంతో ప్రత్యేకాధికారులుగా ఉంటూ బదిలీపై వెళ్లగా మరికొంత పదవీ విరమణ పొందారు. దీంతో వారి స్థానాల్లో జగిత్యాల రూరల్ మండలంలోని 7 గ్రామాల్లో ప్రత్యేకాధికారులను నియమించారు. చల్‌గల్, చెర్లపల్లి ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో రమాదేవి, జాబితాపూర్, ధర్మారం ప్రత్యేకాధికారిగా ఎంపీవో రవిబాబు, హైదర్‌పల్లి, గొల్లపల్లి, వెల్దుర్తి గ్రామాలకు ఎంఈవో గంగాధర్‌ను ప్రత్యేకాధికారిగా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి మదన్‌మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు సంకష్టహర చతుర్థి ప్రత్యేక పూజలు

ధర్మపురి: సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని నేటి ఉదయం ధర్మపురిలోని ప్రాచీన శ్రీరామలింగేశ్వరాలయం ప్రాంగణంలోని హేరంబ గణపతి దేవాలయంలో ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ పురోహితులు, వేదపండితులు పాలెపు ప్రవీణ్‌శర్మ, బొజ్జ సంతోష్‌శర్మ తెలిపారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో ఎన్ఆర్‌జీఈఎస్ నిధులు రూ. 12 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ డీఈ రమణా రెడ్డి భూమిపూజ చేసి పనులను కార్యక్రమంలో పీఆర్ఏఈ అభినవ్, మాజీ ఎంపీటీసీ పోనకంటి వెంకట్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, నాయకులు గుజ్జెరి ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కథలాపూర్: మండలంలోని సిరికొండ నుంచి తక్కళ్లపెల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు సిరికొండ శివారులో కల్వర్టు శిథిలావస్థలో ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టు వద్ద రోడ్డు కోతకు గురైంది. ఈ రోడ్డు గుండా భారీ వాహనాలు వెళ్లితే అందులో కూరుకుపోయే ప్రమాదముంది. అధికారులు చొరవ చూపి మరమ్మతు చేయించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
లక్ష్మీకాంత్,ఆర్‌అండ్‌బీ ఏఈ, కథలాపూర్, సెల్ నంబర్: 7705237843

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



ఆటల పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈవో



కోరుట్లలో పోటీలు ప్రారంభిస్తున్న అధికారులు

కోరుట్ల రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి అండర్ -14,17 బాలికల కబడ్డీ, ఖోఖో పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మండల పరిషత్ అధికారి రామకృష్ణ, ఎంఈఓ నరేశంలు ప్రారంభించారు.

మల్యాల: మండల పాఠశాలల క్రీడా పోటీలను తాటిపల్లి రెసిడెన్సియల్ పాఠశాలలో మంగళ వారం బాలికల క్రీడా పోటీలను ఎంఈవో జయసింహ రావు జెండా ఊపి ప్రారంభించారు.

గొల్లపల్లి: చిల్వాకోడూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను మంగళవారం ఎంఈవో రాజన్న ప్రారంభించారు.

రాయికల్: క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందని తహసీల్దార్ నాగార్జున అన్నారు. మంగళవారం మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు.

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌జీఎఫ్ క్రీడలను ఎంఈవో సిరుప నాగభూషణం ప్రారంభించారు.

బుగ్గారం: మండల కేంద్రంలో వివిధ విభాగాలలో క్రీడాపోటీలను ఎంపీడీవో అఫ్జల్‌మియా ప్రారంభించారు. మొదటిరోజు అండర్– 14,అండర్– 17 కేటగిరీలో బాలబాలికలకు కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ ఎంపిక పోటీలను నిర్వహించారు.

డిప్లమో ఇంజినీర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

జగిత్యాలరూరల్: జిల్లా తెలంగాణ పవర్ డిప్లమో ఇంజినీర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బి.సుందర్, కార్యదర్శిగా వరుణ్‌కుమార్, అడ్వైజర్‌గా సదాశివరెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజు, ఆఫీస్ సెక్రటరీగా రంజిత్, మహిళా రిప్రజెంటేటివ్‌గా మౌనికలను ఎన్నుకున్నారు. జగిత్యాల డివిజన్ కార్యదర్శిగా బి.శ్రీధర్, కోశాధికారిగా మహేశ్, సెంట్రల్ డివిజన్ సెక్రటరిగా శ్రీనాథ్, కోశాధికారిగా సంతోష్, ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సుబ్రమణ్యేశ్వర్‌రావు డెప్యూటీ జనరల్ సెక్రటరీ మల్లిఖార్జున్, సహాయ కార్యదర్శి అనిల్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్, డీఈ మనోహర్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఏనుగు రాజిరెడ్డి

రాయికల్: రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాయికల్ మండల కార్యవర్గంను మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏనుగు రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా తిరుకోవెల వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బత్తిని నిరంజన్, కోశాధికారిగా సింగని రాందాస్, అసోసియేషన్ అధ్యక్షుడిగా చిలువేరి ఆశన్న, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనర్సయ్య, రాములు, నిర్వహణ కార్యదర్శిగా శ్రీనివాస్, ఆకు నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా చిలువేరి నర్సయ్య ఎన్నికయ్యారు.

ఉన్నత పాఠశాలలకు హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

జగిత్యాల: పదో తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసినా ఉన్నత పాఠశాలలకు ఇంత వరకు హెచ్‌ఎం పోస్టు మంజూరు కాని పోస్టులకు వెంటనే జీహెచ్‌ఎం గ్రేడ్ –2 పోస్టు మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మచ్చ శంకర్ అన్నారు. మంగళవారం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 300 వరకు ఉండగా, జగిత్యాల జిల్లాలో 11 పాఠశాలలున్నాయని పేర్కొన్నారు. వెంటనే పోస్టులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహించాలి

కోరుట్ల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రభాకర్ స్మారక భవనంలో తెలంగాణ రైతాంగ పోరాట ఉత్సవాల కరపత్రం, పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో రాధ,రాజు,రమేష్,గోపాల్, సమీర్, లక్ష్మీనారాయణ,షేక్ చాంద్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

గొల్లపల్లి: మండలంలోని భీంరాజ్‌పల్లి గ్రామానికి చెందిన సామల విజయ (50) అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి కథనం ప్రకారం... గ్రామానికి చెందిన విజయ గత 15 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. వ్యాధి నయం కోసం పలు ఆస్పత్రులు తిరిగినా జబ్బు నయం కాలేదు. ఈ క్రమంలో లక్షలాది రూపాయలు ఖర్చయ్యాయి. జబ్బు నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలో సోమవారం అర్ధరాత్రి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. తెల్లవారేసరికి కన్పించకపోయేసరికి చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికగా వ్యవసాయ బావిలో శవమై కన్పించింది. మృతురాలి కుమారుడు అంజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

కోరుట్ల: పట్టణ శివారు వెంకటసాయినగర్‌లో విద్యుత్ షాక్‌తో మంగళవారం ఐదు గేదెలు మృతి చెందాయి. పాడి రైతు అబ్దుల్ అఫిజ్‌పూర్ రహమాన్‌కు చెందిన గేదెలు ఒకదానికొకటి ఘర్షణ పడి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ సపోర్ట్ తీగకు తగిలాయి. విద్యుత్ షాక్ తగిలి గేదెలు అక్కడే మృతి చెందాయి. విద్యుత్ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గేదెలు మృతి చెందటంతో తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని పాడి రైతు కోరాడు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ధర్మపురి: మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎంఈవో సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించారు.సమాజానికి గొప్ప పౌరులను అందించే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,తహసీల్దార్ శ్రీనివాస్, నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న 10 మంది ఉపాధ్యాయులు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాగా, బుధవారం గొల్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సన్మానించనున్నట్లు ఎంఈవో రాజన్న తెలిపారు.

కథలాపూర్: మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 11 మందిని మంగళవారం కథలాపూర్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో అధికారులు సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు అర్జున్, కిషన్‌రావు, రాజయ్య, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.